# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

గురువారం | 08 మే , 2025 | పేజీలు : 06


## యాదగిరిగుట్ట దేవస్థాన బోర్డు చైర్మన్‌గా బిసిలకు అవకాశం కల్పించాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** గతంలో ఎన్నడూ లేని విధంగా యాదగిరిగుట్ట దేవస్థాన బోర్డు ఛైర్మన్‌ను నియమిస్తున్నందున బీసీలకు అవకాశం కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ బుధవారం సచివాలంయంలో దేవాదాయశాఖ మంత్రి కొండ సురేఖను కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో సర్పంచ్ నుంచి మంత్రుల వరకు ఒకే కులానికి చెందిన వారే ఉంటున్నారని బీసీలను ఓట్లు వేసే యంత్రాలుగానే ఉపయోగించుకుంటున్నారని కేవలం దేవస్థాన ఛైర్మన్ పదవైనా బీసీలకు ఇవ్వాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో బూర శ్రీనివాస్‌గౌడ్, గోదా రవీందర్, చంద్రమోహన్‌రాయ్ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతితో రైతులకు మేలు

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ప్రజాపక్షం/చిట్యాల(నకిరేకల్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం నూతనంగా తీసుకొచ్చిన భూభారతి చట్టంతో రైతులకు ఉండే అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. భూభారతి చట్టంలో భూ సమస్యల పరిష్కారం కోసం ఎంపిక చేసిన నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గంలోని నకిరేకల్ మండలంలోని గ్రామాలలో రెవిన్యూ సదస్సుల కార్యక్రమాలలో భాగంగా బుధవారం చందనపల్లిలో జరిగిన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ఈ సదస్సులలో రైతులు వారికి ఏవైనా సమస్యలుంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సాదాబైనామా, పిఓటి వంటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెలసులుబాటు కల్పించిందని తెలిపారు. తెలంగాణ వచ్చిన తరువాత అసైన్‌మెంట్ భూములకు ఎలాంటి పట్టాలు ఇవ్వలేదని, అయితే అసైన్‌మెంట్ భూములను అమ్మడం లేదా కొనడం చేయకూడదని, 2017కు ముందు ఏదైనా లావాదేవీలు జరిగినట్లైతే అలాంటి వాటికి దరఖాస్తులు చేసుకుంటే పరిశీలించడం జరుగుతుందన్నారు. సాదా బైనామాకు సంభందించి సుప్రీంకోర్టులో కేసు ఉండటం వల్ల అలాంటి వాటిని పరిష్కరించేందుకు సమయం పడుతుందన్నారు. ఇలాంటి వాటికి కూడా భూభారతిలో పరిష్కరించే వెసులుబాటును ప్రభుత్వ కల్పించిందని, ఆర్‌డిఓ పరిధిలో వీటిని రెగ్యులరైజ్ చేసేందుకు అవకాశం ఉందని తెలిపారు. నకిరేకల్ మండలాన్ని పైలట్ కింద తీసుకుని భూభారతిలో సమస్యలను పరిష్కారం చేయడం జరుగుతున్నదని, వీటిని రైతలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఆర్‌డిఓ వై అశోక్ రెడ్డి, తహసిల్దార్ జమీర్ పాల్గొన్నారు.



## గ్రామాల్లో ప్రగతి విప్లవం

### ఎమ్మెల్యే బాలునాయక్

**ప్రజాపక్షం/దేవరకొండ:** దేవరకొండ మండలంలోని శకృ తండాలో 10 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును,మైనంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును అధికారులు,ప్రజా ప్రతినిధులతో కలిసి బుధవారం దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ప్రారంభించారు.అనంతరం దేవరకొండ మండలంలోని మర్రి చెట్టుతండా వద్ద 15లక్షల రూపాయల వ్యయంతో మైత్రి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ వారు ట్రైకర్ నిధులతో నిర్మించిన గోదాంను నాబార్డ్ సూర్యాపేట డిడిఎం రవీందర్ నాయక్,ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే బాలు నాయక్.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రగతి విప్లవం మొదలైందని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పిఎసిఎస్ చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమి రాంసింగ్ నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరి కృష్ణ, ఎంపిడిఓ డానియల్, స్పెషల్ ఆఫీసర్ శంకర్ పాల్గొన్నారు.

## బాధ్యతగా విధులు నిర్వహిస్తే గుర్తింపు

**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్:** జీ నెట్వర్క్ ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రి చేతులమీదుగా తెలంగాణ రియల్ హీరోస్ అవార్డుని అందుకోవడం అభినందనీయమని జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ అన్నారు. గత కొన్ని నెలల క్రితం అంతర్ రాష్ట్ర దొంగల ముఠా పార్థీ గ్యాంగ్ ను చాకచక్యంగా సమర్ధవంతంగా అడ్డుకొని నిందితులను పట్టుకోవడంలో బాధ్యతగా విధులు నిర్వర్తించిన సిసిఎస్ హెడ్ కానిస్టేబుల్ విష్ణు వర్ధన్ గిరి, ఇట్ కేర్ విభాగంలో పనిచేస్తున్న కానిస్టేబుల్ విక్రమ్‌ల సేవలను గుర్తించి జీ నెట్వర్క్ ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రి చేతులమీదుగా తెలంగాణ రియల్ హీరోస్ అవార్డుని అందుకున్న సందర్భంగా బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని తన చాంబర్లో జిల్లా ఎస్‌పి అభినందించారు. ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖలో బాధ్యతగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించే అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందన్నారు.



## కూలీల పేరుతో చొరబాటుదారులు?

### తెలంగాణేతరులు ఆధార్ కార్డు కలిగి ఉండాలి

### వలస కూలీలకు అవగాహన కల్పిస్తున్న పట్టణ ఇన్‌స్పెక్టర్ రమేష్

**ప్రజాపక్షం/భువనగిరి** : యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జీవనం సాగించాలంటే ఆధార్ కార్డు తప్పనిసరి అని భువనగిరి పట్టణ ఇన్స్పెక్టర్ రమేష్ అన్నారు. కూలీల పేరుతో చొరబాటుదారులను అరికట్టేందుకు, నేరాల నియంత్రణలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని జగదేవపూర్ చౌరస్తాలో రోజువారి కూలీ కి వెళ్లే వారితో మాట్లాడి అవగాహన కల్పించారు. ఆధార్ కార్డు తీసుకోనిరాని వారు స్థానిక పోలీస్ స్టేషన్లో లిఖీత పూర్వకంగా వ్రాసి ఇచ్చి మరుసటి రోజు వచ్చి తెలియాజేయాలని ఆయన పేర్కొన్నారు. భువనగిరి జిల్లా కేంద్రంలో వివిధ ప్రాంతాల నుంచి పని కోసం వచ్చి జీవనం కొనసాగిస్తున్నారని, ఇతర రాష్ట్రాల నుంచి కూడా భువనగిరి జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున వలస వచ్చి వివిధ పనులపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని వారందరూ కచ్చితంగా ఆధార్ కార్డు చూపించి జిల్లా కేంద్రంలో తిరగాలని ఆయన సూచించారు. ఇదే విషయాన్ని జిల్లా కేంద్రంలో విస్తృత ప్రచారం చేసి నేరాలను అరికట్టోచ్చని ఆయన తెలిపారు. జిల్లా కేంద్రంలో ఉన్న వార్డుల వారీగా తిరిగి అనుమానం వచ్చిన వారిపై నిఘా పటిష్టం చేసి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన సూచించారు. అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ కోసం పేకాట శిబిరాలపై, మాదకద్రవ్యాల నియంత్రణ, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, శక్తి యాప్పై విస్తృతస్థాయిలో ప్రజానీకానికి అవగాహన కల్పించి దిశానిర్దేశం చేశారు. అలాగే సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నేరాల కట్టడికి చర్యలు చేపట్టేందుకు ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని సీఐ రమేష్ తెలిపారు.



## ఇందిరమ్మ ఇండ్లకు కొర్రీలు పెట్టొద్దు

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు గురిజ రామచంద్రం

**ప్రజాపక్షం/మునుగోడు:** అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురిజ రామచంద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం మండల కేంద్రంలో సిపిఐ మండల కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను మంజూరులో ఎలాంటి కొర్రీలు పెట్టకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు.సిపిఐ మండల 15వ మహాసభ మండలంలోని సింగారం గ్రామంలో జరపడానికి కార్యవర్గం సమావేశంలో ఏకగ్రీవ నిర్ణయం చేశారు. మండల కార్యవర్గ సభ్యుడు ఉప్పునూతల రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను,జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి, బిలాలు,మాజీ జెడ్పిటిసి గోస్కుండ లింగయ్య,కార్యవర్గ సభ్యులు కాయిత వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





## అన్నదానం

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి మాత అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఫ్లై ఓవర్ వద్ద సుమారు 500 మంది పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వాసవి వనితాక్లబ్ ఆధ్వర్యంలో సమాజసేవే లక్ష్యంగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాసవిమాత జన్మదినాన్ని పురస్కరించుకుని దాతల సహకారంతో అన్నదానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాబినెట్ సెక్రటరీ బిక్కుమళ్ల కృష్ణ, ఆర్‌సి తోనుకుమారి, సంతోష్, జెడ్‌సి బుద్ధ శ్రీనివాస్, జిల్లా ఇన్‌ఛార్జి మిట్టపల్లి రమేష్, ఆర్‌సి గుమ్మడవెల్లి శ్యాంసుందర్, యామ సంతోష్, శ్రీరంగం రాము, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## 49వ సారి ఓరుగంటి కిట్టు రక్తదానం



**ప్రజాపక్షం/కోదాడ:** స్వర్ణభారతి ట్రస్టు వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి కిట్టు 49వ సారి రక్తదానం చేసి ప్రాణదాతగానిలిచారు. బుధవారం కోదాడ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గీత అనే మహిళకు అత్యవసరంగా ఓ పాజిటివ్ బ్లడ్ అవసరం కావడంతో వారు స్వర్ణభారతి ట్రస్టు సభ్యులకు సమాచారం ఇవ్వగా, వెంటనే స్పందించిన ఓరుగంటి కిట్టు 49వ సారి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యంగ ఉన్నవారు రక్తదానం చేయడంతో ప్రాణపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడిన వారమవుతామని, తప్పని సరిగా యువతి, యువకులు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో చారుగండ్ల రాజశేఖర్, గాదంశెట్టి శ్రీనివాసరావు, వెంపటి వెంకటనారాయణ, నజీర్, బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## చెక్కు పంపిణీ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని 27వ వార్డుకు చెందిన షేక్ షబ్బీర్ మహమ్మద్‌కు రూ.50వేల విలువగల సీఎం సహాయ నిధి మంజూరు కాగా బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి లబ్దిదారుడికి చెక్కు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పేదలకు వరమని, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, గొట్టిముక్కల లక్ష్మ ణ్, దేశిడి శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



## శ్రీ వాసవీ కన్యాకపరమేశ్వరి అమ్మవారి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/కోదాడ:** శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి అశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోదాడ డిఎస్పీ మామిళ్ల శ్రీధర్‌రెడ్డి, కోదాడరూరల్ సిఐ రజితారెడ్డి లు అన్నారు. బుధవారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జన్మదినం సందర్భంగా కోదండ రామస్వామి ఆలయంలో ఆలయ కమిటి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కరుణ కటాక్షంతో ప్రజలంతా సుభీక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అమ్మవారికి తిరొక్క పూలతో పుష్పాలంకరణ చేసి అందంగా ఆలంకరించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఆలయంలో కుంకుమ పూజలు చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు నాగుబండి వీరయ్య భద్రమ్మ చారిట్రబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో యర్ర వెంకటనారాయణ జ్ఞాపకార్థం వేలాదిమంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు నాగుబండి రంగా జ్యోతి, యర్ర భారతమ్మ, యర్ర శ్రీనివాసరావు, చంద్రశేఖర్, అనూష, యర్ర వశిష్ట, గాయత్రి, గరిడేపల్లి లక్ష్మ ణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** నేటి నుండి ఈనెల 23 వతేదీ వరకు హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల,బాలికల ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు వేసవి శిక్షణ శిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు శిక్షణ శిభిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని హుజూర్‌నగర్ ఎమ్‌ఈఓ భూక్యా సైదానాయక్ కోరారు. బుధవారం ఎమ్‌ఈఓ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు వేసవి శిక్షణ శిభిరంలో పాల్గొనాలన్నారు. ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు ఈ శిక్షణ శిభిరం కొనసాగుతుందని తెలిపారు. ఈ శిభిరంలో డాన్స్,డ్రాయింగ్,వాలీబాల్,వ్యక్తిత్వ వికా సం స్పోకెన్ ఇంగ్లీస్ తదితర అంశాలపై అనుభవం కలిగిన నిపుణులచే శిక్షణ ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ శిభిరంలో విద్యార్థులకు స్నాక్స్ కూడా అందజేయడం జరుగుతుందన్నారు.

## ఘనంగా పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** జిల్లా కేంద్రంలోని అలంకార్ రోడ్డులో పట్టణ స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 18వ ఆరాధన మహోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ కాలజ్ఞాన తత్వాలను బోధించిన యోగి, సంఘసంస్కర్త వీరబ్రహ్మేంద్రస్వామి అని అన్నారు. వీరబ్రహ్మేంద్రస్వామి వారు తన కాలజ్ఞానంతో రాసిన ఎన్నో విషయాలు నేడు నిజమవుతున్నాయని అన్నారు. ప్రపంచంలో వింత జరిగిన ఆనాడే బ్రహ్మంగారు చెప్పారని తెలిపారు. భవిష్యత్ తరాలకు ఆయన బోధనలు మార్గదర్శనమని అన్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు తొగటి మురళి, పట్టణ అధ్యక్షులు ఆకారపు పరిపూర్ణచారి, రాష్ట్ర సలహదారులు నారాయణ దాసు, రామాచారి, నర్సింహచారి, బాణాల శ్రీనివాస్, అనుముల బ్రహ్మచారి, తాడూరి నర్సింహచారి, బార్గవచారి తదితరులు పాల్గొన్నారు.

## వదిలి వేయబడ్డ బాలల రక్షణ కోసం 'ఉయ్యాల'



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** జిల్లాలో ఎవరైనా అనాధ బాలలను వదిలేయడం లాంటివి చేయకూడదని తప్పనిసరి పరిస్థితుల్లో పిల్లలను పోషించలేని పరిస్థితి ఉన్నట్లయితే అట్టి పిల్లల్ని సంబంధిత హాస్పిటల్లో ఏర్పాటు చేసినటువంటి ఉయ్యాల నందు అప్పగించలని జిల్లా సంక్షేమ అధికారిని కె.వి కృష్ణవేణి కొరారు.వదిలి వేయబడ్డ పిల్లలను సంరక్షించడం కోసం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని ప్రసూతి వైద్యశాలలు ,జిల్లా కేంద్ర ఆస్పత్రి మరియు శిశు గృహ నందు ప్రత్యేకంగా ఉయ్యాల ఏర్పాటు చేశారు.జిల్లా కేంద్ర ఆస్పత్రి,శిశుగృహ నందు ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడినటువంటి ఉయ్యాల కార్యక్రమాన్ని ప్రారంభించి కృష్ణవేణి మాట్లాడుతూ జిల్లాలోని ఎవరైనా తప్పనిసరిగా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులను సంప్రదించి చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని సూచించడం జరిగింది అక్రమ దత్తత తీసుకున్నటువంటి దంపతులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు మరింత సమాచారం కొరకు మహిళా శిశు సంక్షేమ శాఖ వారిని శ సంప్రదించాలని అన్నారుఈ కార్యక్రమంలో సిడబ్ల్యూసి చైర్ పర్సన్ చింతా కృష్ణ , మెంబర్ ఈద భాస్కర్, జిల్లా ఆస్పత్రి సూపర్డెంట్ అరుణ కుమారి,రజిని రీజినల్ మెడికల్ ఆఫీసర్, కో ఆర్డినేటర్ హరిత డిసిపియు గణేష్ సిబ్బంది ,శిశుగ్రహ సిబ్బంది పాల్గొన్నారు.

## బీమా చెక్కు అందజేత



**ప్రజాపక్షం/అడ్డగూడూరు:** ధర్మారం గ్రామానికి చెందిన మందుల విజయ రోడ్డు ప్రమాదంలో మృత్తి చెందగా బిఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా చెక్కు రెండు లక్షలు చౌళ్లరామారంలో గ్రామంలోమాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేసారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండలపార్టి అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణం ప్రారంభం

**ప్రజాపక్షం/వలిగొండః** వలిగొండ మండలం నెమలికాల్వ గ్రామంలో నాగర్జున జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ద్వారా ప్రోపరేటర్ అంబోజు అంజయ్య ఏర్పాటు చేసిన ఎరువుల దుకాణం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పారిశ్రామికవేత వంగాల వాసుదేవ్ గౌడ్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చుట్టుపక్కల పది గ్రామాల రైతులకు ఎరువుల దుకాణం అందుబాటులో ఉంటుందని అన్నారు. రైతుల అవసరాలకు అనుగుణంగా అన్ని రకాల విత్తనాలను ఎరువులను మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మద్దెల సందీప్ గౌడ్ , బిక్షపతి గౌడ్, రమేష్, రేగు శీను, శ్రీనివాస్, బిజెపి నాయకులు కాశీనాథ్ ఎర్ర సోమిరెడ్డి చుట్టుపక్క గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/అడ్డగూడూరు:** వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని ఈనెల 15, 16,17 తేదీలలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి వికలాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వికలాంగుల జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్ కోరారు. అడ్డగూడూరు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద వికలాంగుల సమస్యలు పరిష్కారించాలని బుధవారం కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వికలాంగులకు నిరుద్యోగ భృతి, ఉపాధి హామీ పథకంలో ప్రత్యేకంగా ఉపాధి కల్పించి ఒక్క రోజుకు 600/ రూపాయల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వికలాంగుల అందరూ ఐక్యమత్యంగా ఉన్నప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కంబాల భద్రయ్య, పనుమటి సైదులు, , కడియం నాగయ్య,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఆరాధన మహోత్సవం

**ప్రజాపక్షం/మునగాల:** మండల కేంద్రంలోని శ్రీకాశి, విశ్వేర సహిత శ్రీ గోవిందామాంబ సమేత శ్రీ మద్య విరాట్ పోతులూరి వీరబహ్మేంద్రస్వామి దేవాలయంలో స్వస్థ శ్రీ చంద్ర మానేనా శ్రీవిశ్వ వాసు నామ వైశాఖ దశమి సందర్భంగా బుధవారం వీరబ్రహ్మేంద్రస్వామి వారి 332వ ఆరాధన మహోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ వ్యవస్థాపకులు ముత్యాల సత్యనారాయణ మాట్లాడుతూ శ్రీ చంద్ర మానేనా శ్రీవిశ్వ వాసు నామ వైశాఖ దశమిన వీరబ్రహ్మేంద్రస్వామి వారు జీవ సమాదిలోకి వెళ్లిన రోజు సం దర్భంగా ప్రతి సంవత్సరం ఆనవాయితీగా స్వామి వారికి ప్రత్యేక పూజలను వైభవంగా జరుపుకుంటామని అన్నా రు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు ఇనుగుర్తి వీరచారి, ముత్యాల కృష్ణ, వెంకటేశ్వర్లు, శివ, ఓంకారం, జనార్ధన్, బంగారపు శ్రీనివాస్, ముత్యాల సునీత, సంధ్య, గోవిందమ్మ, సుజాత, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఆవు మృతి



**ప్రజాపక్షం/మోటకొండూరు:** యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండలంలోని ఇక్కుర్తి గ్రామానికి చెందిన బోడ పరుశు రాములు పాడి ఆవు వ్యవసాయ బాయి దగ్గర ఉండడంతో మంగళవారం రాత్రి ఉరుములు మెరుపులతో కురిసిన భారీ వర్షానికి ఇనుప స్తంభం మీద జంపర్ వైర్ కట్ అయి పాడి ఆవు మీద కరెంటు వైర్ పడడంతో అక్కడికక్కడే మృతి చెందింది . ఆవు విలువ 80000 వేలు ఉంటుంది. ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరుతున్నారు.



## రజక సంక్షేమ సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా దీప

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** రజక సంక్షేమ సంఘం మహిళా విభాగం సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలిగా హుజూర్‌నగర్‌కు చెందిన గూడెపు దీపను నియామకమయ్యారు. బుధవారం రజక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముప్పు భిక్షపతి ఆదేశానుసారం రజక సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దీప మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంతటి బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు,వర్కింగ్ ప్రెసిడెంట్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. మహిళా సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానన్నారు. దీపను పలువురు అభినందనలు తెలిపారు.

## 18 సంవత్సరాలలోపు పిల్లలకు వాహనాలు ఇస్తే చర్యలు

**ప్రజాపక్షం/మునగాల:** 18 సంవత్సరాలలోపు చిన్న వయసు ఉన్న వారికి వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని మునగాల ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, రోడ్డు ప్రమాదాల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కారు డ్రైవింగ్ నడిపేవారు తప్పకుండా సీటుబెల్టు ధరించాలని, ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెంట్ తప్పకుండా ధరించి వాహనాలు నడపాలన్నారు. ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినట్లయితే హెల్మెంట్ ఉంటే స్వల్పగాయాలతో బయటపడే అవకాశం ఉందని, చిన్న వయసు పిల్లలకు వాహనాలు ఇవ్వడం తల్లిదండ్రులు మరిచిపోవాలన్నారు.

## ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/ మోటకొండూరు:** కాటేపల్లిలోని ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ కంపెనీలో జరిగిన పేలుడు ఘటనలో మరో కార్మికుడు మృతి చెందాడు.ఏప్రిల్ 29న జరిగిన పేలుడులో కార్మికుడు బర్ల శ్రీకాంత్ కు తీవ్రగాయాలు కావడంతో హైదరాబాద్ యశోద హాస్పిటల్ కు తరలించగా చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మృతి చెందినట్లు కంపెనీ యాజమాన్యం ప్రకటించారు.

## భారీగా విరాళాలు

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** పట్టణంలో శిధిలావస్థకు చేరుకున్న శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ, శ్రీశ్రీశ్రీ మారమ్మ,శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ,శ్రీశ్రీశ్రీ కోట మైసమ్మ దేవాలయాలను పునఃనిర్మాణానికి చేపట్టిన కార్యక్రమములో భాగంగా ధాతలు ధాతృత్వంతో భారీగా విరాళాలు అందజేశారు. ఈ నేపథ్యంలో బుధవారం పట్టణానికి చెందిన మాజీ ఎంపిటిసి,చిట్యాల మార్కెట్‌కమిటి వైస్ ఛైర్మన్ ఐతరాజు యాదయ్య రెండు లక్షలు, గ్రామ ప్రముఖులు యానాల రాంరెడ్డి ఒక లక్ష , కుమ్మర సంఘం పట్టణ అధ్యక్షులు రాధారపు యాదగిరి ఇరవై వేలు, కుమ్మర సంఘం మండల శాఖ ఉపాధ్యక్షులు రాధారాపు దేవయ్య పది వేలు రూపాయలను విరాళాంగా అందించారు. ఈ కార్యక్రమములో గ్రామ పెద్దలు రాధారపు బిక్షపతి, సట్టు సత్తయ్య, సామ కొండల్ రెడ్డి,పుల్లెంల అచ్చాలు, దుబ్బాక శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం

**ప్రజాపక్షం/నల్లగొండ ( నకిరేకల్):** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా వివిధ కార్మిక సంఘాలతో కలిసి బిఆర్‌టియు మేడే జెండాను బిఆర్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత సిలివేరు ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్మికుల నిర్దేశించి మాట్లాడడం జరిగింది. మేడే కార్మిక అమరవీరుల స్ఫూర్తితో కార్మికులంతా పోరాటాలకు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచారు.పోరాడి సాధించుకున్న భవనిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 29 కు కుదించి నాలుగు లేబర్ కోడ్ లుగా కుదించి కార్మికులను వీధిలో పాలు చేసి బడా పెట్టుబడిదారులకు కార్పొరేట్లకు దోపిడీకి బార్ల తెరిచి మళ్లీ 18 గంటల పని విధానాన్ని తీసుకొచ్చే




ప్రయత్నం చేస్తుందని దీని తిప్పి కొట్టడానికి యావత్ కార్మిక లోకం సిద్ధమై మే నెల 20వ తేదీన జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షులు వనం చంద్రావు, మాజీ ఎంపీటీసీ ఇమ్మడపాక లక్ష్మీ వెంకన్న, సీనియర్ ఎంపిటిసి గోనె నరసింహారావు, ఆలకుంట్ల యాదగిరి, తండు సత్తయ్య, ఆలకుంట్ల శంకర్, పగడాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వీరయ్య, జిల్లా వెంకటయ్య, నల్ల వెంకటమ్మ పాల్గొన్నారు.

# అనుమతి లేని శ్రీ చైతన్య పాఠశాల ఫ్లెక్సీ,బ్యానర్లు తొలగింపు




**ప్రజాపక్షం/దేవరకొండ:** ఎలాంటి అనుమతులు లేకుండా దేవరకొండ లో ఖమ్మం శ్రీ చైతన్య పాఠశాల అడ్మిషన్ లు నిర్వహించడాన్ని నిరసిస్తూ బుధవారం ఎస్ ఎఫ్ ఐ నాయకులు ఫ్లెక్సీ,బ్యానర్స్ అంటించిన వాటిని తొలగిస్తూ అడ్మిషన్స్ సెంటర్ కు తాళం వేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ మాట్లాడుతూ కార్పొరేట్ విద్య పేరుతో రంగురంగుల బ్రోచర్లతో, ఐపీఎల్, ఐఐటి, స్పార్క్ బ్యాచ్ అనే వివిధ రకాల పేర్లతో తల్లిదండ్రులను మోసం చేస్తూ దేవరకొండ ప్రాంతంలో విద్యను వ్యాపారం చేయడానికి ఖమ్మం శ్రీ చైతన్య పాఠశాల యజమాన్యం ఇప్పటికే ఫ్లెక్సీ, బ్రోచర్స్ వివిధ రకాలుగా ప్రచారం చేయడం నిబంధన ప్రకారం విరుద్ధం అని జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్, సి.హెచ్ కార్తీక్, అర్జున్,నాని, మనోహర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** తుర్కపల్లి మండలంలోని ములకలపల్లి గ్రామంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ హాజరై మాట్లాడుతూ మండలంలో ఉన్న పిఎసిఎస్ సెంటర్లు,ఐకెపి సెంటర్ల వద్ద ధాన్యాన్ని కొనుగోలు వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకొని రాగా సెంటర్లు ప్రారంభమై సుమారు నెలరోజులు కావస్తున్నా ఇప్పటివరకు కొన్ని సెంటర్లలో మూడు లారీల కంటే ఎక్కువ ధాన్యం బయటికి వెళ్లలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడికి చేరుకున్న స్థానిక ఎమ్మార్వో దేశ్య సంబంధిత అధికారులతో మాట్లాడి కొనుగోలు వేగవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్,సీనియర్ నాయకులు గుండెబోయిన వెంకటేశం, సిల్వర్ పెంటయ్య, కోట నాగరాజు, గుండెబోయిన బాలకృష్ణ, రైతులు మీట్య నాయక్, రాజు ,ఎల్లయ్య ,శంకర్ మల్లేశం, జగదీష్, తదితరులు పాల్గొన్నారు

# మతి స్థిమితం లేని వ్యక్తి కనబడుటలేదు

**ప్రజాపక్షం/ మోటకొండూర్:** మోటకొండూర్ మండలంలోని దిలావర్ పూర్ లోని మాతృ శ్రీ డెయిరి పామ్ లో ఒరిస్సా రాష్ట్రానికి చెందిన భత్ర దైత్రి (19) గత ఆరు నెలలుగా పనిచేస్తూ అక్కడే నివాసముంటు జీవిస్తున్నారు. మానసికంగా, మతిస్థిమితం లేక ఇంతకు ముందు ఇంటి నుండి చెప్పకుండా వెళ్లి రెండు మూడు రోజులు తర్వాత తిరిగి వచ్చినాడని స్థానికులు తెలిపారు. గతనెల 26న డెయిరీ ఫామ్ నుండి ఎవరికి చెప్పకుండా వెళ్ళినాడని, చుట్టూ ఉన్న ప్రాంతాలలో, రైల్వే స్టేషన్లో, బస్టాండ్ లలో వెతకగా ఎలాంటి సమాచారం లభించలేదని తప్పిపోయిన వ్యక్తి తండ్రి బత్ర మధు మోటకొండూర్ పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మోటకొండూర్ ఎస్ఐ నాగుల ఉపేందర్ యాదవ్ తెలిపారు. తప్పిపోయిన వ్యక్తి డైరీ ఫామ్ నుంచి బయటకు వెళ్ళేటప్పుడు నల్లటి ప్యాంటు చొక్కా ధరించాడని, అతని ఎత్తు 5 అడుగుల 9 అడుగుల, గోధుమ రంగు ఉంటాడని,



హిందీ, ఒరిస్సా భాష మాత్రమే మాట్లాడుతాడని సమాచారం తెలిసిన వారు మోటకొండూరు పోలీస్ స్టేషన్ 8712662808 ఫోన్ చేసి తెలుపాలని ఉపేందర్ తెలిపారు.

## ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు తప్పనిసరి

**ప్రజాపక్షం/ మోటకొండూరు:** ఆధార్ తరహాలో ప్రతి రైతుకు యూని కోడ్ అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలు జారీ చేశాయని,ఫార్మర్ రిజిస్ట్రీ పేరుతో ప్రతి రైతుకు 11 అంకెల విశిష్ట సంఖ్య కేటాయించనున్నారని, రైతుల నమోదుపై వ్యవసాయాధికారులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని ఈ నెల 5 నుంచి రైతువేదికలలో ఫార్మర్ రిజిస్ట్రీ ప్రారంభించినట్లు మోటకొండూరు ఎ ఓ రమాదేవి తెలిపారు.భూమి ఉన్న ప్రతి రైతు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరాలతో సమాచారం ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదవుతుందని, రెవెన్యూ శాఖ ద్వారా పొందిన పట్టా పుస్తకాల వివరాలను రైతు అధార్ సంఖ్యతో అనుసంధానం చేయడంతో ఫార్మర్ ఐడి కేటాయిస్తారని,రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలు నేరుగా రైతులకు చేరాలనే ఆలోచనతో ప్రత్యేకంగా రైతులకు కార్డులను అందిస్తున్నారని తెలిపారు. గ్రామాల వారీగా నమోదు పూర్తి చేయడం జరుగుతుందని రమాదేవి తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/ వలిగొండ :** గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే మరణించిన ఎఫ్ఎస్ సిఏ సభ్యుడు,మాజీ అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి కుటుంబాన్ని ఎఫ్ఎస్ సిఏ సంఘ సభ్యులు పరామర్శించడం జరిగింది.ఈ సందర్భంగా వారి కూతురు కొంతం హర్షిత పేరున ఎఫ్ ఎస్ సి ఎ సంఘము తరుపున 87,000 రూపాయలను ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి వారి కుటుంబానికి అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ సిఏ అధ్యక్షులు కొండూరు బాలరాజు,గౌరవ సలహాదారులు పబ్బు ఉపేందర్ బోస్, ప్రధాన కార్యదర్శి గంజి చండిప్రసాద్, కుంభం వెంకటపాపిరెడ్డి, ఐటిపాముల ప్రభాకర్, ఐటిపాముల రవీంద్ర,యానాల సత్యనారాయణ రెడ్డి,కూర శ్రీనివాస్, నాగరాజు పాల్గొన్నారు.

## పెయింటర్స్ యూనియన్ ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** మండలంలోని తిర్మలాపురం గ్రామానికి చెందిన తీగుళ్ల శ్రీధర్ పలుగుల మైసమ్మ పెయింటర్ యూనియన్ సభ్యుడైన ఇతను ఇటీవల మరణించాడు.ఈ సందర్భంగా వారి కుటుంబానికి తుర్కపల్లి పెయింటర్స్ యూనియన్ తరపున 50 కిలోల బియ్యం 5వేలు,తుర్కపల్లి శ్రీ గణపతి పెయింట్ షాప్ తరపున 5కిలోల మంచినూనె క్యాను తో పాటుగా 2వేలా రూపాయలు, బిల్డ్టాహోప్స్ పెయింట్ షాప్ తరపున 1000 రూపాయలు,జగదేవపూర్ పెయింట్ షాప్ తరపున 50 కిలోల బియ్యం మృతుని కుటుంబానికి అందచేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు రాజు, ఉపాధ్యక్షుడు హుస్సేన్, మాజీ కోశాధికారి శ్రీశైలం, యూనియన్ సభ్యులు, పెయింట్ షాప్ యజమానులు,పాల్గొని ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఉగ్రవాదులను తరిమివేయాలి



**ప్రజాపక్షం/అడ్డగూడూరు:** భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తన్ ఉగ్రవాదులను , బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా భారత్ లోకి చొరబడిన అక్రమ వలసదారులను గుర్తించి తరిమివేయాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ననుబోతు సైదులు అన్నారు. ఈ సందర్భంగా పార్టీ అధిష్టానం పిలుపుమేరకు అడ్డగూడూర్ తాహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ నరసింహారావుకు బిజెపి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కురాకుల వెంకశ్వర్లు, మరాటి కుమారస్వామి, మేకల ఇమ్మానియల్, లింగాల శ్యాంసుందర్ రెడ్డి, నవీన్, కృష్ణారెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ నెట్ బాల్ సెలక్షన్స్

**ప్రజాపక్షం/నందికొండ:** ఈనెల 9 శుక్రవారం నాగార్జునసాగర్ హిల్ కాలనీ లో గల సెయింట్ జోసఫ్ పాఠశాలలో 16 సంవత్సరాలలోపు బాల బాలికలకు సబ్ జూనియర్ నెట్ బాల్ సెలక్షన్స్ జరుగునని ఉమ్మడి నల్లగొండ జిల్లా జనరల్ సెక్రెటరీ జె.కిరణ్ కుమార్ తెలిపారు మే 2009 లోపు జన్మించి ఉన్న క్రీడాకారులు దీనికి అర్హులని సెలక్షన్స్ కి వచ్చే క్రీడాకారులు తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో తీసుకొని ఉదయం 9 గంటలకు స్కూల్ వద్దకు రావాలని వివరాల కొరకు ఈ క్రింది ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు 9160494743.

## రవీంద్రనాథ్ ఠాగూర్ 164వ జయంతి



**ప్రజాపక్షం/దేవరకొండ:** స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం రవీంద్రనాథ్ ఠాగూర్ 164వ, జయంతి సందర్భంగా అధ్యక్షుడు ఎన్‌విటి, ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, సభ్యులతో కలిసి రవీంద్రనాథ్ ఠాగూర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించినారు. అనంతరం వారు మాట్లాడుతూ జన గణమన జాతీయ గీతాన్ని రచించి మనకు అందించిన గొప్ప వ్యక్తి అని,అలాంటి గొప్ప వ్యక్తులను మనం ఎప్పుడూ మరవరాదని సందర్భంగా వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి కృష్ణ కిషోర్, కే.పంతుల నాయక్ ,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండి.యూనిస్, సైదులు,భాస్కర్, సందీప్, రమేష్, ఏడుకొండలు,చైతన్య, బుజ్జి, జమీర్, శివ, ఆంజనేయులు, శ్రీను, విష్ణు, రాము పాల్గొన్నారు.

## పాప్య నాయక్ మృతి బాధాకరం

**ప్రజాపక్షం/దేవరకొండ:** దేవరకొండ మండలం బొల్లిగుట్ట తండా కు చెందిన మాజీ వార్డు సభ్యులు దేవోజి తండ్రి పాప్య నాయక్ మృతి బాధాకరమని జిల్లా బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం దేవరకొండ మండలం బొల్లిగుట్ట తండాలో పాప్య నాయక్ పెద్ద కర్మ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులర్పించారు.అయన వెంట మాజీ వైస్ ఎంపీపీ సుభాష్,పిఏసిఎస్ వైస్ చైర్మన్ రమావత్ ఉమేందర్ కుమార్, మాజీ ఎంపీటీసీ కడారి సైదులు, జెల్ల రేణు గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు నేనావత్ కళ్యాణ్ నాయక్ , బొడ్డుపల్లి కృష్ణ ,రమావత్ తులసీరామ్,వడ్త్యా బాలు ,సైదులు, సామ్య నాయక్ , కిషన్,సంజీవ నాయక్, తదితరులు ఉన్నారు



# మాదిగ జాతి అభివృద్ధి కోసం కృషి



**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్:** మాదిగ జాతి అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతానని తెలంగాణ మాదిగా రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి కృష్ణ మాదిగ పేర్కొన్నారు.బుధవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీఎంఆర్‌పిఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎడవల్లి మధుబాబు మాదిగ చేతుల మీదుగా జిల్లా అధ్యక్షులు ఊట్కూరి కృష్ణ మాదిగ కు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు శిరసనోళ్ళ బాలరాజు మాది గ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లా కమిటీలను పూర్తిస్థాయిలో నిర్మాణం చేస్తున్న భాగంలో జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కత్తి ఉపేందర్ మాదిగ, తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గంగదేవి శ్రీనివాస్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు: గార్లపాటి ఈదయ్య ,జిల్లా ప్రధాన కార్యదర్శి, చిందాల సంపత్ కుమార్,పట్టణ అధ్యక్షులు బండారు శ్రీను,ఉపాధ్యక్షులు మైలపాక రామకృష్ణ,కల్లెపురం అశోక్ కుమార్, ఊట్కూరి సుధాకర్, వేముల లక్ష్మణ్ పాల్గొన్నారు.

# గుండాలలో 1104 నూతన దిమ్మె ఆవిష్కరణ



**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రం లోని విద్యుత్ ఉప కేంద్రంలో 1104 యూనియన్ నూతన దిమ్మె ను 1104 జిల్లా అధ్యక్షులు పగిడం యాదగిరి తో కలిసి ఆవిష్కరించిన జిల్లా జనరల్ సెక్రటరీ అమర్నాథ్ ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతు విద్యుత్ ఉద్యోగులకు ఈపి ఎఫ్ నుండి జీపి ఎఫ్ సాధించే వరకు అలాగే ఆర్టిజెన్ కార్మికులను జె ఎల్ ఏం లు గా గుర్తించే వరకు 1104 యూనియన్ యాజమాన్యం తో పోరాటం చేస్తుంది అని అన్నారు త్వరలో కార్మికుల అన్ని సమస్య లు పరిష్కారం అవుతాయి ఎవ్వరు కూడా అధైర్య పడవద్దు అని భరోసా ఇచ్చారు. అదేవిధంగా గుండాల 1104 యూనియన్ సెక్షన్ లీడర్గా అనంతల శేఖర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ వెంకటేష్, డివిజన్ అధ్యక్షులు షకీల్, కార్యదర్శి రమేష్ రెడ్డి,వర్కింగ్ ప్రసిడెంట్, సత్యనారాయణ,అదనపు కార్యదర్శులు గోపాల్, బాబు గౌడ చౌటుప్పల్ కార్యదర్శి పరమేశ్వర్ రెడ్డి సబ్ డివిజన్ అధ్యక్షులు గోడిశాల వెంకన్న, సీనియర్ నాయకులు గోడిశాల నర్సయ్య, బాలెంల దుర్గయ్య మోత్కూర్ అడ్డగూడూర్ సెక్షన్ లీడర్ కాటం శ్రీనివాస్,నాయకులు ఉపేంద్ర చారి, రామ చంద్రయ్య,సురేందర్ రెడ్డి, కాజా, శ్రీనివాస్ రెడ్డి, బీరప్ప, సురేష్, వెంకన్న, సురేష్ శ్రీను,పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ తిమ్మమ్మ అవ్వ బ్రహ్మోత్సవాలు,విగ్రహ ప్రతిష్ఠలు

**ప్రజాపక్షం/ ఎర్రవల్లి :** ఇటిక్యాల మండలం ఉదండాపురం గ్రామంలో వెలిసిన శ్రీ తిమ్మమ్మవ్వ బ్రహ్మోత్సవాలు, విగ్రహ ప్రతిష్టలు ఘనంగా జరిగాయి. ఈనెల 5 నుండి 7 వరకు శ్రీశ్రీశ్రీ తిమ్మమ్మ అవ్వ వార్షిక బ్రహ్మోత్సములు , గ్రామ దేవతల విగ్రహముల ప్రతిష్ట మహోత్సవములలో శ్రీ లక్ష్మి పద్మావతి నమేత , శ్రీ వేంకటేశ్వర స్వామి వారి తిమ్మమ్మ అవ్వ ధ్వజరోహణము, తిరుకళ్యాణం, రథోత్సవము బ్రహ్మోత్సవ గ్రామ దేవత విగ్రహములు ప్రతిష్టా కార్యక్రమాలు జరిగాయి. 5న శ్రీ గణపతి పూజ, పుణ్యావాచనము, రక్షాబంధనమే, ఋత్వికవరణం, శ్రీ దేవతల ఆహ్వానము, జలాదివాసుము, 6 న ఆహ్వానిత దేవత పూజ, గణహోమం, రుద్రహోమం, నవగ్రహ హోమం, వాస్తు హోమం, వేదాపారాయణం, దేవాలయ శుద్దీకరణ, దేవత మూర్తులకు జలవాస, ధాన్యాది, పాలాభిషేకం, గంగాజలవ, పుష్పాభిషేకం, తిమ్మమ్మ అవ్వ దేవస్థానము ధ్వజరోహణము, గరుడ నివేదసములు, సంతానప్రాప్తి, గరుడే ప్రసాదమ, తీర్థా ప్రసాదములు వితరణ, 7న యంత్ర ప్రతిష్ట, మూర్తి ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, నేత్రోన్మీలనం, జ్వాలాదర్శనం, గోదర్శనం పూర్ణాహుతి, ఆశీర్వచనం మొదలగు కార్యక్రమాలు, సా॥ 6 గంటలకు రథాంగ హోమము, బలిహరణము, శ్రీశ్రీశ్రీ తిమ్మమ్మ అవ్వ రథోత్సవము, అన్నదానం కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమ సందర్భంగా పూజా కార్యక్రమాలలో పాల్గొని కార్యక్రమాలను తిలకించి అమ్మవారి ఆశీర్వాదాన్ని పొందారు. ఇట్టి ప్రతిష్ఠ, బ్రహ్మోత్సవములు బ్రహ్మశ్రీ 1048 సహసద్రిక ప్రతిష్టాపన చార్య జె. రమేశాచార్యులు, మల్దకల్ బృందంచే జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు.

## ఘనంగా వాసవి మాత జయంతి ఉత్సవాలు

**ప్రజాపక్షం/ నార్కట్‌పల్లి :** ఆర్య వైశ్యుల ఇలవేల్పు అమ్మవారి స్వరూపం ఐన వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. బుధవారం పట్టణంలోని వాసవి భవన్ నందు అమ్మవారి జయంతి పర్వదినమును పునస్కారించుకుని అమ్మవారి విగ్రహానికి పంచామృత అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ కమిటి సభ్యులు బిళ్ళ కంటి గీత , పసునూరి గీత, బండారు గీత, బండారు రాజ్యలక్ష్మి ,పసునూరి వాసవి, భాశెట్టి పద్మ,ఇడుకుళ్ల సునీత, పబ్బతి రంగమ్మ, గట్టు లీల పాల్గొన్నారు.

## పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలపై దాడిని స్వాగతిస్తున్నాం

భువనగిరి ఎంపి కిరణ్‌కుమార్‌రెడ్డి..



**ప్రజాపక్షం/భువనగిరి:** పహల్గాం ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా భారత దేశ సైనిక దళాలు 9 పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలపై చేసిన దాడిని స్వాగతిస్తున్నామని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి, సైనిక దళాలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు. టెర్రరిజాన్ని వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వంచేపట్టబోయే ఏ చర్యకైనా రాజకీయాలకుఅతీతంగా మద్దతిస్తాం తెలిపారు.



## చిన్నారులకు ఎమ్మెల్సీ ఆశీర్వాదం

**ప్రజాపక్షం/మునుగోడు:** మండలంలోని రత్తిపల్లి గ్రామానికి చెందిన సిపిఐ నాయకులు మోకాళ్ళ పరమేశం వెలగలగూడెం గ్రామానికి చెందిన రేవల్లి ముత్యాలు గార్ల కొడుకు కూతుర్ల నూతన పట్టు వస్త్ర అలంకరణ కార్యక్రమానికి బుధవారం వివిధ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఆయన వెంట సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురిజ రామచంద్రం, తీర్పారి వెంకటేశ్వర్లు, సురిగి చలపతి, మండల కార్యదర్శి చాపల శ్రీను,బొమ్మరబోయిన లాలు, ఈదులకంటి కైలాస్, కాగిత వెంకన్న, కట్కూరి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.


## నూతన ప్రిన్సిపాల్‌గా పదవీ బాధ్యతలు



**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్, స్థానిక హీల్ కాలనీ లోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాల నూతన ప్రిన్సిపాల్ గా రవికుమార్ బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇదే పాఠశాలలో ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహించి నరాజశేఖర్ వేంపాడుకు బదిలీపై వెళ్లగా అతని స్థానంలో వరంగల్ జిల్లా స్టేషన్ ఘన్పూర్ పాఠశాలలో ప్రిన్సిపల్ గా పనిచేస్తున్న రవికుమార్ ఇక ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టారు. వీరికి మాజీ ప్రిన్సిపాల్ రాజశేఖర్, ఏటీపీ గాయత్రి కళాశాల అధ్యాపకులు,పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల, కళాశాల సిబ్బంది ఘనస్వాగతం పలికి శాలువలతో సత్కరించారు.

## ప్రభుత్వ యునాని వైద్యశాలలో మెరుగైన సేవలు

**ప్రజాపక్షం/ మానవపాడు:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండలం కేంద్రంలో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ప్రభ్యుత్వ మునాని వైద్యశాలలో మెరుగైన సేవలు అందిస్తున్న డాక్టర్ కమ్రూన్ షా మాట్లాడుతూ యునాని వైద్యంతో సహా స్వదేశీ ఔషధ పర్యవేక్షణ యొక్క ఆధునిక వైద్యం ఎక్కువగా వ్యాధి , బాధ అనే భావన పై మాత్రమే ఆధారపడి ఉంటుంది, దీనిని వ్యక్తికి ఏదైనా, ఒక ఔషధం లేదా కషాయాన్ని ఇవ్వం ద్వారా చికిత్స చేయవచ్చే అయితే, సంబంధం లేని అనేక రకాల అనారోగ్యాలు (ఆహారం వంటివి) తీసుకున్న పదార్థాలకు అసాధారణ ప్రతిచర్యల వల్ల సంవిస్తాయని , ఆ పదార్థాలను నిలిపి వేయడం ద్వారా నివారణ ప్రభావిత మవుతుందన్నారు. లక్షణాలు తరచుగా నిర్దిష్టంగా కాకుండా అస్పష్టంగా , తీవ్రంగా కాకుండా దీర్ఘకాలికంగా ఉండటం వల్ల కూడా ఇబ్బంది తలెత్తుతుంది. చిరాకు, నిరాశ, అలసట, తలనొప్పి, కీళ్ల, కండరాల నొప్పి లేదా జీర్ణశయాంతర ప్రేగుల అవాంతరాల ఫిర్యాదులను మానసిక లేదా భావోద్వేగ మూలం అని తోసిపుచ్చవచ్చు. ఈ వైద్య శాలలో ఎక్కువగా స్త్రీ, పురుషుల వృద్ధుల మోకాళ నొప్పులకు చిన్నపిల్లలకు , పిల్లలు కలగని వారికి తెల్ల పోడలు ఉన్నవారికి, చర్మవేడిగా ఉన్నా వారికి , ఫ్రీగా చెకప్ చేసి , ఫ్రీగా మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే ఇక్కడ ఉన్న పిహెచ్ సి లో ప్రతిరోజూ స్త్రీ, పురుషులకు యోగ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.



# ఆడపిల్లలు ఇంటికి వెలుగునిచ్చే మణిదీపాలు

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఆడపిల్లలు ఇంటికి వెలుగునిచ్చే మణిదీపాలని ఆడ పిల్లల సంరక్షరణ బాధ్యతగా స్వీకరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి బుధవారం నిర్వహిస్తున్న మా పాప మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా రఘునాథపాలెం మండలం జింకలతండా గ్రామంలో బేగం కుటుంబ సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు ఆడ పిల్లలను పుట్టనిద్దాం ... పెరగనిద్దాం అనే నినాదంతో ముగ్గులు వేసి కలెక్టర్‌కు ఘన స్వాగతం పలికారు. బేగం షరీఫ్ దంపతులకు 25 మార్చి 2025న ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి వారి ఇంటికి వచ్చిన కలెక్టర్ పాప తల్లిదండ్రులతో కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్ సర్టిఫికెట్స్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆడపిల్లలే ఇంటికి మణిదీపాలని ప్రస్తుత యుగంలో అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా పోటీపడుతూ దూసుకెళ్తున్న మహిళలు ఏ రంగంలో తక్కువ కాదని నిరూపిస్తున్నారని ఆయన అన్నారు. జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టిన జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి మంచి సందేశం అందించాలని తెలిపారు. మహాలక్ష్మి పుట్టినందుకు శుభాకాంక్షలు తెలపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖాధికారి రాంగోపాల్ రెడ్డి, రఘునాథపాలెం మండల తహసీల్దార్ లూథర్ విల్సన్, ఎంపిడివో అశోక్ కుమార్, ఆర్ఐ ప్రవీణ్, అంగన్‌వాడీ టీచర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మహోత్సవం





**ప్రజాపక్షం/వైరా:** వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో గల శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి మందిరం నందు స్వామి వారి ఆరాధన మహోత్సవం బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి రుద్రాక్షల నరసింహచారి మాట్లాడుతూ అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు భూత భవిష్యత్ వర్తమాన కాలజ్ఞాన శాసనకర్త జాతి మత కుల బేత రహిత సంఘ సంస్కర్త విరాట్ స్వరాట్ సామ్రాట్ స్వరూపులైన రహిత సంఘ సంస్కర్త విరాట్ స్వరాట్ సామ్రాట్ స్వరూపులైన శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాముల వారు లోక కళ్యాణం కోసం వైశాఖ శుద్ధ దశమి నాడు సచ్చిదానంద స్వరూపుడై పై చూపు నిలిపి తపోవజ్ఞానముతో జీవ సమాధి ప్రవేశం చేశారు. స్వామి వారు జీవ సమాధి తపోవనిష్ట పొంది నేటికి 332 సంవత్సరాలు అవుతుంది. స్వామి వారి ఆరాధన ఉత్సవాల్లో భాగంగా అయ్యప్పస్వామి ఆలయం దగ్గర గల చింతోజు నాగేశ్వరరావు ఇంటి దగ్గర స్వామి వారి చిత్రపటం, ధ్వజమునకు పూజలు నిర్వహించి ద్విచక్ర వాహనాల ర్యాలీతో ఊరేగింపుగా బయల్దేరి శాంతినగర్, సత్రం బజార్, గాంధి చౌక్, కూరగాయల మార్కెట్, బ్రాహ్మణపల్లి, రింగు రోడ్డు మార్గం ద్వారా స్వామి వారి మందిరమునకు చేరుకున్నారు. ఊరేగింపుగా తీసుకొచ్చినటువంటి స్వామి వారి ధ్వజమును స్వామి వారి మందిరం దగ్గర ప్రతిష్ట చేశారు. స్వామి వారి మందిరం దగ్గర ఏర్పాటు చేసిన మండపంలో స్వామి వారి జీవ సమాధి వద్ద చింతోజు నాగేశ్వరరావు దంపతులచే పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల తర్వాత స్వామి వారి జీవ సమాధిని భక్తులు దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన సంతర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి, మండల అధ్యక్షులు రుద్రాక్షల నరసింహాచారి దంపతులు తూమాటి వీరబ్రహ్మాచారి, బండారు అనంతాచారి, తూమాటి శ్రీరాములు, సజ్జనపు పర్వతాచారి, తాటికొండ నాగేశ్వరరావు, శోభనాచారి, రంగు శ్రీనివాసచారి, ఎలగందుల రమణాచారి, దంతోజు వెంకటాచారి, చిట్టోజు నాగేశ్వరరావు, దోనోజు సుబ్బారావు, కృష్ణ, మోదేపల్లి అప్పారావు, అర్చకులు రంగు పాపాచార్యులు పూజలు నిర్వహించారు. ఇంకా కూరగాయల వ్యాపారులు అలాగే మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి అన్న ప్రసాదం స్వీకరించారు.

# వైరా లయన్స్‌క్లబ్ 20వ అధ్యక్షునిగా బుచ్చి రామారావు



**ప్రజాపక్షం/వైరా:** వైరా లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షుడిగా క్లబ్ సీనియర్ సభ్యులు ఏడునూతల బుచ్చిరామారావు 2025–26 సంవత్సరానికి గాను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వైరా క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు తెలిపారు. వైరాలో శ్రీసాయి మందిరంలో బుదవారం బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మీటింగ్‌లో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ సమక్షంలో బుచ్చిరామారావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన ప్రకటించారు. 2025–26 సంవత్సరానికి గాను లయన్స్‌క్లబ్ అధ్యక్షులుగా వై.బుచ్చిరామారావు, ఉపాధ్యక్షులుగా రంఅ సత్యనారాయణ, రెండో వైస్ ప్రెసిడెంట్‌గా ఏపూరి రాజారావు, సెక్రటరీగా చెరుకూరి శ్రీనివాసరావు, కోశాధికారిగా గద్దె నీరజ, జీఎస్టీ కోఆర్డినేటర్‌గా కన్యదారి హనుమాయమ్మ, జిఎంటి కోఆర్డినేటర్‌గా కొల్లా రాంబాబు, జిఈటి కోఆర్డినేటర్‌గా షేక్ లాల్‌మహ్మద్, క్లబ్ పిఆర్‌వోగా పులి కృష్ణార్జున్‌రావు ఎన్నికైనట్లు చింతలపూడి వెంకటేశ్వరరావు తెలిపారు. అనంతరం ముఖ్య అతిధిగా విచ్చేసిన డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా 19 సంవత్సరాలు పూర్తిచేసుకొని 20వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంలో ఆయన హర్షం ప్రకటించారు. వైరా లయన్స్‌క్లబ్ గొప్ప చరిత్ర కలిగిందని, అందుకు పూర్వపు అధ్యక్షులు సహకారం క్లబ్ సభ్యులు అంకితభావంగా పనిచేయడం వలన క్లబ్‌కు చాలా గర్వకారణం అని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం క్లబ్‌కు ఆదర్శంఅ నిలిచిందని అన్నారు. లయన్స్‌క్లబ్ ఆఫ్‌వైరా అంతర్జాతీయ స్థాయిలోనే అగ్రగామిగా నిలిచిందని, కోట్లాది రూపాయలతో పర్మినెంట్ ప్రాజెక్టులు చేపట్టి రెండు తెలుగు రాష్ట్రాల్లో మన్ననలు పొందిందని అన్నారు. లయన్స్ క్లబ్ డైరెక్టర్స్ , జీఎస్టీ కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్‌రావు, జోన్‌చైర్మన్ పెనుగొండ ఉపేందర్‌రావు, క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్, జిల్లా కమిటీ సభ్యులు వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, నూకల శ్రీనివాసరావు, నూకల ప్రసాదరావు, మాదినేని సునీత, గజ్జల కృష్ణమూర్తి, డాక్టర్ తుమ్మా శ్రీనివాసరెడ్డి, చింతనిప్పు వెంకటయ్య, చింతోజు నాగేశ్వరరావు, క్లబ్ సభ్యులు కట్ల సురేష్, నల్లమోతు లక్ష్మీ నారాయణ, మాదినేని దుర్గాప్రసాద్, వీరారెడ్డి, నంబూరి రామారావు, కొమిరిశెట్టి శ్రీధర్, దాసు, మిట్టపల్లి వెంకటరమణ, మిట్టపల్లి శివ, మిట్టపల్లి నాగేశ్వరరావు తదితరులు నూతన కమిటీకి అభినందనలు తెలియజేశారు.

# రాష్ట్ర ప్రభుత్వ దళిత రత్న అవార్డు పొందిన దర్గాయి హరిప్రసాద్



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవముల సందర్భంగా ప్రతి సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా దళిత సమస్యలపై అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకువెళ్లే విధంగా పనిచేస్తున్న అత్యుత్తమ వ్యక్తులను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ ఇచ్చే దళిత రత్న అవార్డును ఈ సంవత్సరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్134వ జయంతి ఉత్సవాల సందర్భంగా భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు భువనగిరి పట్టణానికి చెందిన దర్గా హరి ప్రసాద్ కు బుధవారం హైదరాబాదులోని సంక్షేమ భవన్ సాంఘిక సంక్షేమ కార్యాలయంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీత దర్గాయి హరిప్రసాద్ మాట్లాడుతూ,... భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంలో పని చేస్తూ దళిత సమస్యలపై గత రెండు దశాబ్దాలకు పైగా పోరాడుతున్న నన్ను గుర్తించి నాకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక దళిత రత్న అవార్డు అందజేసిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, నాయకులు పడిగెల ప్రదీప్, దాసరి మధు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవీ మాత కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి..




**ప్రజాపక్షం/ భువనగిరి:** శ్రీ వాసవి మాత కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశాను సారంగా క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ ప్రకారం స్థానిక అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రధాన పూజారి శ్రీ నరేంద్ర శర్మ , జూనియర్ పూజారి తివారి గార్ల ఆధ్వర్యంలో అమ్మవారి కుంకుమార్చన , ఒడిబియ్యము, మంగళహారతులు, స్థానిక వాసవి వనితల ఆధ్వర్యంలో రంగ రంగ వైభవంగా జరిగినది. ప్రోగ్రాంలో హాజరైన వాసవి వనితలకు అమ్మవారి వాయనము , తాంబూలం అమ్మవారికి సమర్పించిన చీరల పంపిణీ జరిగినది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు జీడిగం లక్ష్మయ్య సెక్రెటరీ సుగ్గుల చంద్రశేఖర్ ట్రెజరర్ కొడితాల కరుణాసాగర్ రీజియన్ చైర్మన్ తాటిపల్లి రవీందర్ జోన్ చైర్మన్ పోకల సోమన్న, ఉపాధ్యక్షుడు పద్మాల ప్రభాకర్ మాజీ జోన్ చైర్మన్ చీకటిమల్ల రాములు గురు స్వామి మరియు సభ్యులు ఆవారు నాగేందర్ పాల్గొన్నారు.

# రైతు బజార్ బంద్

**ధరలు పెంచాలని వ్యాపారస్తుల డిమాండ్ – ఒప్పుకోని మార్కెట్ కమిటీ**

**ప్రజాపక్షం/భువనగిరి:** రైతు బజార్ లో అమ్ముతున్న కూరగాయల రేట్లు పెంచాలని దళారుల డిమాండ్ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి రైతు బజార్ లోని కూరగాయల వ్యాపారులు అమ్మకాలు నిలిపివేసి బుధవారం బంద్ పాటించారు. భువనగిరిలో అందుబాటులో లేని కూరగాయలు హైదరాబాద్ నుండి తీసుకొచ్చి అమ్ముతున్న కూరగాయలకు సైతం అదే ధరకు అమ్మాలన్న నిర్ణయంపై కూరగాయల వ్యాపారులు నిరసన తెలియజేశారు. స్థానిక రైతు బజార్ లో ధర పెంచకుండా విక్రయాలు జరపాలని అధికారులు చెప్పడాన్ని తప్పుబట్టారు. హైదరాబాద్ నుండి తీసుకొచ్చిన కూరగాయలు ఇక్కడి రేటుకే విక్రయాలు జరిపితే గిట్టుబాటు ధర లేక కొనుగోలు దారులు రాక, అమ్మకాలు జరగక ఇబ్బందులు పడతామని కూరగాయల వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం భువనగిరి రైతు బజార్ లో కూరగాయల అమ్మకాలు జరగకుండా అమ్మకదారులు తీర్మానించి బంద్‌కు పిలుపునిచ్చారు. వాస్తవానికి భువనగిరి ప్రజల అవసరాలకు స్థానికంగా పండించే పంటలు సరిపోవు. చాలా రకాల కూరగాయలు ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఇతర ప్రాంతాల్లోనూ పంటల దిగుబడి పడిపోయింది. స్థానిక పంటలూ ఇటీవలి వర్షాలకు దెబ్బతిన్నాయి. మరో వైపు వేసవి నేపథ్యంలో కాయగూరల వినియోగం కూడా పెరిగిపోయింది.



# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

**-జాబితాలో పేరు లేని వారు ఆందోళన చెందొద్దు**
**-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**





**ప్రజాపక్షం/పినపాక:** రానున్న మూడు, నాలుగేళ్లలో రాష్ట్రంలోని పేదలందరికి ఇళ్లు నిర్మించి ఇస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం పినపాక మండల పరిధిలోని గొట్టెల గ్రామానికి చెందిన ఇర్పా లక్ష్మి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ ఆయన చేసి, పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల కాలంలో 20లక్షల ఇందిరమ్మ ఇల్లు నిర్మించడమే ధైర్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. నియోజకవర్గానికి 3500 ఇల్లు మంజూరు చేశామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పదేళ్లుగా ఇళ్లు లేక పేద ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో 3500 ఇల్లతో పాటు మరికొన్ని ఇల్లును మంజూరు చేసేందుకు ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారని అన్నారు. లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అర్హత లేని జాబితాను సిద్ధం చేస్తే అధికారులపై చర్యలు ఉంటాయని, ఇల్లు నిర్మించే క్రమంలోనూ మధ్యలోనే నిలిపివేస్తామని హెచ్చరించారు.ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో బిల్లులను జమ చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవారికి పార్టీతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని, ప్రజలకు మంచి చేస్తే కూడా ఓర్వలేక ప్రతిపక్షాల నేతలు విమర్శిస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎంఎల్ఏ తెల్లం వెంకట్రావ్, ఎంఎల్సి బాలసాని లక్ష్మి నారాయణ, బ్రహ్మయ్య, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు కోర్సా ఆనంద్, స్పెషల్ ఆఫీసర్ తాతారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామనాథం, డిఎల్పివో సుధీర్‌కుమార్, తహసీల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో సునీల్‌కుమార్, ఎంపీవో వెంకటేశ్వరరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, పలు శాఖల అధికారులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపాలెం మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

**-మండలంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రఘునాథపాలెం మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం రఘునాథపాలెం మండల కేంద్రంలో ఆయన పర్యటించారు. రూ. 30 లక్షలతో చేపట్టిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం భవన మౌలిక సదుపాయ, కాంపౌండ్ గోడ నిర్మాణ పనులకు ఎంజిఎన్ఆర్ ఈజిఎస్ నిధులు రూ. 2.33 కోట్లతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు సిఆర్ఆర్ నిధులు కోటి రూపాయల అంచనా వ్యయంతో రఘునాథపాలెం రైస్‌మి ల్లు నుండి ఖమ్మం ఇల్లందు రోడ్డు వరకు నిర్మించనున్న బిటి రోడ్ల నిర్మాణ పనులకు సిఆర్ ఆర్ నిధులు రూ.1.10 కోట్లతో ఎస్సి కాలనీలో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, రోడ్లపై నీరు లేకుండా చూసుకోవడం, రోడ్ల ఆక్రమణలు జరగకుండా చూడాలన్నారు. ప్రజలు ఒప్పుకుంటే మెయిన్ రోడ్డు విస్తరణ చర్యలు తీసుకుంటామన్నారు. మంచి రోడ్లు ఉన్నప్పుడు అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. నాగపూర్ నుంచి అమరావతికి జాతీయ రహదారి వస్తుందని భూములు కోల్పోయే రైతులకు ముందు రూ. 15 లక్షలు ఎకరానికి ఇస్తామని చెబితే తాను కొట్లడి రూ. 35 లక్షలు ఇప్పించానని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరానికి చుట్టు రింగ్ వస్తుందని ఆయన అన్నారు. భూములు కోల్పోయిన రైతులకు దేశంలో ఎక్కడ ఎకరానికి రూ. 35 లక్షలు ఇచ్చిన దాఖలాలు లేవని కేంద్ర ప్రభుత్వంతో తాను కోట్లాడి ఇప్పించానని తెలిపారు. ఇదే జాతీయ రహదారికి ఆంధ్ర ప్రదేశ్‌లో భూ సేకరణ పరిహారం క్రింద రూ. 13 లక్షలు మాత్రమే వచ్చాయని తెలిపారు. రఘునాథపాలెంలోనే రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులం, వైద్య కళాశాలను నిర్మిస్తున్నామని అన్నారు. అంతకు ముందు మంత్రి వైద్య కళాశాల నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించి శంకుస్థాపన ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఆర్డివో జి. నర్సింహారావు, ఆర్అండ్‌బి ఎస్ఈ యాకూబ్, జిల్లా మత్స్య శాఖాధికారి శివప్రసాద్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంఖ్య పెంచేలా బడిబాట నిర్వహించాలి

**- ప్రభుత్వ పాఠశాలలపై సమీక్షించిన అదనపు కలెక్టర్**



**ప్రజాపక్షం/ఖమ్మం టౌన్ :** జిల్లా సంఖ్య పెంచేలా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా॥ పి.శ్రీజ అన్నారు. బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలపై సంబంధిత అధికారులు ప్రధానోపాధ్యాయులతో సమీక్షించారు. ఈ సందర్భంగా శ్రీజ మాట్లాడుతూ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల్లో విద్యార్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన మేర ఉపాధ్యాయులను మండలంలో ఎప్పటికప్పుడు సమీకరించుకోవాలని ఆమె తెలిపారు. పాఠశాలల్లో చేపట్టాల్సిన పనులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టాలని ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలని ప్రధానోపాధ్యాయులకు ఆమె సూచించారు. బడిబాట కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలన్నారు. గ్రామాల్లో ఎంత మంది పిల్లలు ఉన్నారు, ఏఏ పాఠశాలల్లో చదువుతున్నారు, ప్రభుత్వ పాఠశాలలకు తీసుకు వచ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలు, ప్రభుత్వ పాఠశాలలు సాధించిన విజయాలు, సౌకర్యాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని ఆమె అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ, సిఎంవో రాజశేఖర్, ఏఎంవో రవికుమార్, ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కెజిబివి ప్రత్యేకాధికారులు, ఎంపిడిలు, ఏపిఎంలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖకు ఆస్తినష్టం రూ. 80,000



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని కల్లూరు, పెద్ద కోరుకొండి, బత్తులపల్లి విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో మంగళవారం సాయంత్రం అకాల వర్షం గాలి దుమారం కు ఆస్తి నష్టం రూ. 80,000 కలిగినట్లు విద్యుత్ అధికారులు వెంకట్, రామ్‌రెడ్డి లు తెలిపారు. దారుక బంజర్ మూడు, చిన్న కోరుకొండి మూడు, ఒకటి వెస్ట్ లో కారం లో ఒకటి, మొత్తం 8 విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో ఆస్తి నష్టం జరిగినట్లు వెంటనే వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసినట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.


# ధాన్యం కొనుగోళ్ళలో నిర్లక్ష్యంపై చర్యలు

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని పుల్లయ్య బంజర ఐకెపి కొనుగోలు కేంద్రంలో కొనుగోళ్ళలో నాణ్యత పాటించకపోవడంలో లారీలు సరైన సమయంలో తెప్పించకపోవడంతో రైతులు ఆందోళన, నిర్వహణలో నిర్లక్ష్యం తదితర కారణాలతో సంబంధిత కలెక్టర్ ఐకెపి పిడిని ఆదేశించడంతో విచారణ అనంతరం ఇన్చార్జిలైన సిసి, కొనుగోలు కేంద్రం కమిటీ అయిన వారిని సస్పెన్షన్‌కు గురిచేస్తూ పిడి సన్యాసయ్య ఆదేశాలుఇచ్చినట్లుఏపిఎంరాంబాబు తెలిపారు.

# వడదెబ్బకు వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని యజ్ఞ నారాయణపురం గ్రామానికి చెందిన మరిగంటి శేషాచార్యులు (59) ఇంటి నుంచి తమ అవసరాల నిమిత్తం బుధవారం కల్లూరు వచ్చినట్లు అనంతరం ఆర్డిఓ కార్యాలయం వద్ద పాఠశాల సమీపంలో వడ దెబ్బకు గురై మరణించినట్లు బంధువులు తెలిపారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హరిత తెలిపారు.

# విద్యుతాఘాతానికి గురై ఆవు మృతి



**ప్రజాపక్షం /భద్రాద్రి కొత్తగూడెం :** మండల పరిధిలోని రంగాపురం గ్రామ శివారు ప్రాంతంలో మేతకు వెళ్లిన ఆవు మృతి చెందిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. రంగాపురం గ్రామానికి చెందిన మాలోత్ బాలు పశువులు మేత కెళ్లిన సమయంలో విద్యుదాఘాతం సంభవించింది. 11 కేవీ ఇన్సులేటర్ ఫెయిల్ అయ్యి వైర్ తెగిపడి, విద్యుత్ షాక్‌తో ఆవు మృతి చెందినట్లు గ్రామీణ ఏఈ రవీందర్ తెలిపారు. పశు వైద్య సిబ్బందితో పంచనామా, శవ పరీక్ష నిర్వహించారు. విద్యుత్ శాఖ మార్గదర్శకాలననుసరించి నష్ట పరిహారం అందిస్తామని ఏఈ తెలిపారు. పాడి ఆవు మృతి చెందడంతో బాలు కుటుంబం విషాదంలో మునిగింది.

# తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడి మృతి

**ప్రజాపక్షం/కూసుమంచి :** మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన పరిష బోయిన లక్ష్మయ్య (55) బుధవారం నాడు తాడిచెట్టు పై నుండి పడి మృతి చెందాడు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పరీక్షలక్షమయ్య గీత వృత్తినే ఎంచుకొని కల్లు అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి జారిపడడంతో గుర్తించిన స్థానికులు గుడుంబా సభ్యులకు తెలియపరిచి ఖమ్మం ఆస్పత్రికి తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యలో మృతి చెందాడు. గీత వృత్తినే ప్రధాన జీవనాధారంగా చేసుకొని జీవిస్తున్న కుటుంబానికి లక్ష్మయ్య మరణం తీరని లోటుగా మిగిలిపోయింది. లక్ష్మయ్య మరణంతో గ్రామంలో విషాదం చోటుచేసుకుంది.

# కొనుగోలు కేంద్రాల పరిశీలన

**ప్రజాపక్షం/కూసుమంచి:** మండలంలోని చేగోమ్మ మరియు జీళ్లచెరువు ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం సివిల్ సప్లయిస్ డిఎం శ్రీలత సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో కొనుగోలు కేంద్రాలలో ఏమైనా సమస్యలు ఉన్నయా అని అడిగి తెలుసుకున్నారు. బస్తాలు మరియు లారీలను అవసరానికి అనుగుణంగా పంపిస్తామని తెలియజేశారు. తేమ శాతం రాగానే కాటాలు వేయించి కొనుగోలు త్వరితగతిన పూర్తి చేయాలని సెంట్రల్ ఇంచార్జ్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వాణి, చేగొమ్మ పిఎసిఎస్ సీఈవో రామకృష్ణ చారి, ఏఈఓ రవీందర్, రైతులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు అల్లాడుతున్న ధాన్యం రైతులు



**ప్రజాపక్షం/వైరా:** అకాల వర్షాలతో ధాన్యం రైతులు అల్లాడుతున్నప్రభుత్వం అధికారులు స్పందించడం లేదని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. మంగళవారం సాయంత్రం వైరా మండలంలో ఈదురు గాలులతో వచ్చిన వడగండ్ల వానతో కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని తెలంగాణ రైతు సంఘం బృందం పరిశీలించింది. ఈస ందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,మ ండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, రైతు ప్రముఖులు చింతనిప్పు మురళి మాట్లాడుతూ వైరా వ్యవసాయ మార్కెట్‌లో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వలన ధాన్యం ఆరబెట్టే దాకావర్షం నీరు బయటకు పోయే అవకాశం లేక ధాన్యం మొత్తం తడిసి పోయిందన్నారు. అనేక సంవత్సరాలు నుంచి మార్కెట్ అధికారులు దృష్టికి తీసుకొచ్చిన ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు దృష్టి సారించి ధాన్యం కొనుగోలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు, రైతులు హరి వెంకటేశ్వరరావు, కామినేని రవి, మాడపాటి మల్లికార్జున్, మాడపాటి వెంకట్, సామినేని గోవిందరావు, అమరనేని వెంకటేశ్వరరావు, ఆళ్ళ శ్రీనివాస్, కొణిదెన రాజేంద్రప్రసాద్, ధర్మారావు, నల్లమోతు రాజాబాబు, ప్రసాద్, కృష్ణ, మాడపాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.